క్లుప్తంగా

12 నుంచి మారెళ్లవారిపాలెంలో జిల్లాస్థాయి క్రికెట్ పోటీలు

వినుకొండ(నూజెండ్ల): నూజెండ్ల మండలం మారెళ్లవారిపాలెం గ్రామంలో ఈ నెల 12వ తేదీ నుంచి జిల్లాస్థాయి క్రికెట్ పోటీలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. గత 11 సంవత్సరాలుగా ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నామని, శుక్రవారం నుంచి జరిగే ఎంపీఎల్ క్రికెట్ టోర్నమెంట్‌ను సర్పంచ్, మాజీ సర్పంచ్‌లు ఎం.నాగిరెడ్డి, ఎం.పేరిరెడ్డిల చేతుల మీదుగా ప్రారంభిస్తున్నారు. ముఖ్యఅతిథులుగా వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ నక్కా నాగిరెడ్డి, వైఎస్సార్ సీపీ నాయకులు పాల్గొననున్నట్లు నిర్వాహకులు తెలిపారు. మొదటి బహుమతి రూ.35 వేలు, 2వ బహుమతి రూ.20 వేలు తదితర బహుమతులు ఉంటాయని తెలిపారు.

డయల్ యువర్ డీఎంకు రెండు ఫిర్యాదులు

నరసరావుపేట: ఆర్టీసీ డిపో ఆవరణలో బుధవారం నిర్వహించిన డయల్‌యువర్ డీఎం కార్యక్రమానికి రెండు ఫిర్యాదులు అందాయి. కర్లకుంట బస్సును సంతగుడిపాడు గ్రామంలోకి రెగ్యులర్‌గా తిప్పాలని ఎ.సుబ్బారావు, షేక్ బికారి కోరగా రెగ్యులర్‌గా నడుపుతామని డీఎం వారికి సమాధానమిచ్చారు. అలాగే మండల కేంద్రమైన అచ్చంపేట నుంచి జిల్లా కేంద్రమైన నరసరావుపేటకు బస్సు నిర్వహించాలని అచ్చంపేట నుంచి సీహెచ్ చంద్రయ్య కోరగా విషయం సత్తెనపల్లి డిపో పరిధిలోనిదని, జిల్లా ప్రజారవాణా అధికారి దృష్టికి విషయం తీసుకెళతామని డీఎం పేర్కొన్నారు.

మినరల్ వాటర్ ప్లాంటు పనులు ప్రారంభం

శావల్యాపురం: మండలంలోని వేల్పూరు గ్రామంలో శ్రీభూసహిత కళ్యాణ వెంకటేశ్వర స్వామి దేవాలయం సమీపంలో నూతనంగా మినరల్ వాటర్ ప్లాంటు ఏర్పాటు చేయటానికి బోరు వేయించినట్లు కమిటీ సభ్యులు గట్టుపల్లి వీరాస్వామి బుధవారం తెలిపారు. ఈసందర్భంగా ఆయనమాట్లాడుతూ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు తన సొంత స్థలంలో గ్రామపెద్దలు పర్యవేక్షణలో నూతనంగా బాల వికాస్ స్వచ్ఛంధ సంస్థ సారథ్యంలో మినరల్ వాటర్ ప్లాంటు పనులు చేపట్టామన్నారు. ఈకార్యక్రమంలో పార్టీ అధ్యక్షులు తూమాటి కబ్బారావు, సాదినేని చినవెంకయ్య, పారా వెంకట్రావు, గుత్తా సీతారామయ్య, రావి బ్రహ్మయ్య, చింతా యోగిరాములు, మాగం పేరయ్య, మరాసు బ్రహ్మయ్య పంచాయతీ కార్యదర్శి కొమటినేని అశోక్‌చౌదరి, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఆరోగ్య కేంద్రం పనులు వెంటనే పూర్తి చేయాలి



చిలకలూరిపేట: ఆరోగ్య కేంద్రం పనులు వెంటనే పూర్తి చేయాలని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ సమన్వయకర్త మల్లెల రాజేష్‌నాయుడు చెప్పారు. పట్టణంలోని సుగాలీకాలనీలో నిర్మితమౌతున్న డాక్టర్ వైఎస్సార్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని అధికారులతో కలసి బుధవారం మల్లెల రాజేష్‌నాయుడు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిర్మాణపనులు తుదిదశకు చేరుకున్నాక పనులు నెమ్మదించటం సరికాదని చెప్పారు. సంబంధిత కాంట్రాక్టర్‌తో మాట్లాడి పనులు వెంటనే పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ప్రజలకు ఉపయోగపడే ఇలాంటి నిర్మాణాల విషయంలో ఎలాంటి అశ్రద్ధ తగదని వెల్లడించారు. కార్యక్రమంలో 34, 35 వార్డు కౌన్సిలర్లు వడితే కోట్యా నాయక్, రమణి బాయి, వైఎస్సార్ సీపీ నాయకులు పఠాన్ తలహాఖాన్, బేరింగ్ మౌలాలి, పంగులూరి వెంగళరాయుడు తదితరులు పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్షను సద్వినియోగం చేసుకోవాలి



చిలకలూరిపేట: జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని డీఎంఅండ్ హెచ్‌వో డాక్టర్ రవి చెప్పారు. పట్టణంలోని అంబేడ్కర్ కాలనీలో ఉన్న అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్‌లో ఆరోగ్య సురక్ష రెండోదశ వైద్య శిబిరం బుధవారం నిర్వహించారు. శిబిరంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ప్రతి కుటుంబం, ప్రతి పౌరుడు ఆరోగ్య పరిరక్షణే లక్ష్యంగా ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని చేపట్టిందని తెలిపారు. ఈ కార్యక్రమం ఆరు నెలల పాటు కొనసాగుతుందని తెలిపారు. పట్టణ ప్రాంతాల్లో వారానికి ఒక వార్డు చొప్పున వైద్య శిబిరాలు ఉంటాయన్నారు. శిబిరం నిర్వహణకు 15 రోజుల ముందు ఒకసారి, మూడు రోజుల ముందు మరోసారి వార్డు వలంటీర్లు వచ్చి జేఏఎస్–2 పై అవగాహన కల్పిస్తారని వెల్లడించారు. ప్రతి శిబిరంలో స్థానిక వైద్యాధికారితో పాటు ఇద్దరు స్పెషలిస్టు వైద్యులు, ఇతర వైద్య సిబ్బంది సేవలు అందిస్తారని పేర్కొన్నారు. ప్రజల వద్దకే వచ్చి వైద్య సేవలు అందిస్తున్న ఈ అపూర్వ పథకాన్ని ప్రతి వార్డు పరిధిలోని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా మలేరియా అధికారి రవీంద్రరత్నాకర్, వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.



నరసరావుపేటలో పోటీలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి



శావల్యాపురంలో క్రికెట్ ఆడుతున్న ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు



చిరుమామిళ్లలో క్రీడలను ప్రారంభిస్తున్న మల్లెల రాజేష్ నాయుడు

మట్టిలో మాణిక్యాలను వెలికి తీసేందుకే ఆడుదాం ఆంధ్రా

ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి



నరసరావుపేట మండలస్థాయి కబడ్డీ పోటీల్లో తలపడుతున్న క్రీడాకారులు



బొల్లాపల్లిలో ఇరుజట్లతో ఎంపీపీ, ఇన్‌చార్జి ఎంపీడీవో, మండలస్థాయి అధికారులు



చిలకలూరిపేటలో కబడ్డీ ఆడుతున్న క్రీడాకారులు



చిలకలూరిపేటలో క్రీడా జ్యోతి వెలిగించి పోటీలు ప్రారంభిస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు



యడ్లపాడులో మండలస్థాయి క్రీడలను ప్రారంభిస్తున్న ఎంపీపీ ఝాన్సీ, అధికారులు

నరసరావుపేట రూరల్: మట్టిలో మాణిక్యాలు వంటి గ్రామీణ క్రీడాకారుల ప్రతిభను వెలికితీసేందుకే ఆడుదాం ఆంధ్రా క్రీడా పోటీలను ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ప్రారంభించినట్లు ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస రెడ్డి తెలిపారు. మండలస్థాయి ఆడుదాం ఆంధ్రా క్రీడా పోటీలను బుధవారం లింగంగుంట్ల శంకర భారతీపురం జెడ్పీ హైస్కూల్‌లో ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస రెడ్డి ప్రారంభించారు. ముందుగా క్రీడా ప్రాంగణంలో జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం క్రీడాకారులతో క్రీడా ప్రతిజ్ఞ నిర్వహించారు. అనంతరం పోటీలను లాంఛనంగా ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి మాట్లాడుతూ వయస్సుతో సంబంధం లేకుండా ప్రతిభ గల క్రీడాకారులను ప్రోత్సహించాలనే ఉద్దేశ్యంతో ఆడుదాం ఆంధ్రా క్రీడా పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మండల స్థాయిలో 211 జట్లు పాల్గొంటున్నట్లు తెలిపారు. ఈనెల చివరి వరకు మండల స్థాయి పోటీలు జరుగుతాయని తెలిపారు. అనంతరం క్రీడాకారులతో కలిసి వాలీబాల్, కబడ్డీ ఆడి ఉత్సాహపరిచారు. తొలి రోజు బాడ్మింటన్, ఖోఖో, కబడ్డీ, వాలీబాల్ పోటీ లు నిర్వహించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ పదముత్తం చిట్టిబాబు, ఎంపీపీ మూరబోయిన శ్రీనివాసరావు, ఎంపీడీవో శ్రీనివాసరావు, గ్రామ మాజీ సర్పంచ్ పొన్నపాటి విజయకృష్ణారెడ్డి, వైస్ ఎంపీపీ వెంకటప్పారెడ్డి, గిరిజన కార్పొరేషన్ డైరెక్టర్ పాలపర్తి వెంకటేశ్వర్లు, వైఎస్సార్ సీపీ రొంపిచర్ల మండల కన్వీనర్ శ్రీనివాసరెడ్డి, ఆడుదాం ఆంధ్రా మండల కోఆర్డినేటర్ ఝాన్సీరాణి, పలు గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పాల్గొన్నారు.

ఆడుదాం ఆంధ్రాతో క్రీడానైపుణ్యం

శావల్యాపురం: గ్రామీణ ప్రాంతాల యువతీ యువకుల్లో క్రీడా నైపుణ్యం పెంపొందించడానికి ఆడుదాం–ఆంధ్రా కార్యక్రమం ఎంతో దోహదపడుతుందని ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు అన్నారు. బుధ వారం మండలస్థాయిలో ఆడుదాం–ఆంధ్రా క్రీడా పోటీలను స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాల్లో ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు ప్రారంభోత్సవం చేశారు. తొలుత క్రీడాకారుల పరిచయం కార్యక్రమం అనంతరం క్రీడా మైదానంలో క్రికెట్ ఆడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు మాట్లాడుతూ మట్టిల్లో మణిక్యాలను వెలికి తీయదానికి ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయన్నారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వ హయాంలో ప్రభుత్వ పాఠశాలలకు మహర్దశ చోటు చేసుకుందనీ, ఇందులో భాగంగా వినుకొండ ఫస్ట్ వార్డు స్కూలు అభివృద్ధి కోసం ఎన్నెస్పీ కాలనీలో రూ. 2 కోట్ల వ్యయంతో నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టిందన్నారు. ఎస్సీ, ఎస్టీ గురుకుల పాఠశాలలు అభ్యున్నతికి రూ. 18 కోట్లు ప్రభుత్వం నిధులు కేటాయించినట్లు తెలిపారు. భారతదేశంలో విద్య పరంగా ఆంధ్రప్రదేశ్ మొదట స్థానంలో నిలవటం సీఎం వై.ఎస్.జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వ తీరుకు నిదర్శమన్నారు. జాతీయస్థాయి బాల్ బ్యాడ్మింటన్ క్రీడాపోటీల్లో శావల్యాపురం జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థి ఆకుమళ్ళ సమీరా మూడవస్థానం సాధించటం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ యాగసిరి చెన్నమ్మ, ఎంపీపీ ముండ్లమూరి సుహాసిని అనిల్ కుమార్, ఈపూరు మార్కెట్ యార్డు చైర్మన్ చుండూరి వెంకటేశ్వర్లు, మండల ప్రత్యేక అధికారి మూలె వెంకటరెడ్డి, ఎంపీడీవో పేరుమీనా సీతారామయ్య, ఎంఈవోలు మద్దికుంట సాంబశివరావు, పుసులూరి లలితా కుమారి, పాఠశాల ప్రధానోపాధ్యాయు రాలు బి.విజయలక్ష్మి, గ్రామపార్టీ అధ్యక్షులు దేవనబోయిన వీరానారాయణ, మండల మైనార్టీ అధ్యక్షులు దూదెకుల పెదమదార్, వ్యాయామ ఉపాధ్యాయులు రాగుల రాధాకృష్ణమూర్తి, కాకుమాను రాజేష్, బి.మణి, సుజాత, వైఎస్సార్ సీపీ నేతలు ముట్లూరి సత్యం, పొట్టిపాటి శ్రీను,ఈశ్వరయ్య, ఏసురాజు, కార్యదర్శి మహేంద్ర పాల్గొన్నారు.

ఆడుదాం ఆంధ్ర యువతలో ఉత్సాహం

బొల్లాపల్లి: ఆడుదాం ఆంధ్ర మండలస్థాయి పోటీలు బుధవారం మండల కార్యాలయం వద్ద ప్రారంభమయ్యాయి. క్రికెట్ పోటీల్లో బొల్లాపల్లి, అయ్యన్నపాలెం, గరికపాడు, కనుమలచెరువు, మేళ్లవాగు, పేరూరుపాడు, నాయుడుపాలెం, రేమిడిచర్ల సచివాలయాలకు చెందిన టీంలు పాల్గొన్నాయి. ఈ పోటీలను ఎంపీపీ బత్తి రాములు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లా డుతూ ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలు యువతలో ఉత్సాహం నింపిందన్నారు. క్రికెట్, కబడ్డీ, వాలీబాల్, బ్యాడ్మింటన్, ఖోఖో ఆటల పోటీల్లో మండల స్థాయిలో 83 టీమ్‌లు ఎంపికయ్యాయని ఇన్‌చార్జి ఎంపీడీవో షేక్ జిలానీబాషా ఈ మేరకు తెలిపారు. మండలస్థాయిలో వెల్లటూరు జెడ్పీహైస్కూల్‌తో పాటు మోడల్ స్కూల్‌లో ఈ పోటీల నిర్వహించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, పంచాయతీ, సచివాలయ సిబ్బంది, క్రికెట్ టీమ్ జట్లు ఉన్నారు.

గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించేందుకే..

నాదెండ్ల: గ్రామీణ ప్రాంతాల్లో క్రీడలను ప్రోత్సహించేందుకే ఆడుదాం ఆంధ్రా కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నదని వైఎస్సార్ సీపీ చిలకలూరిపేట సమన్వయకర్త మల్లెల రాజేష్ నాయుడు చెప్పారు. చిరుమామిళ్ళ నడికట్టు రామిరెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆడుదాం ఆంధ్రా మండలస్థాయి క్రీడా పోటీలను ఆయన ప్రారంభించారు. వాలీబాల్, క్రికెట్ ఆడి క్రీడాకారులను ఉత్సాహ పరిచారు. వాలీబాల్, క్రికెట్, ఖోఖో, కబడ్డీ, బ్యాడ్మింటన్ పోటీలు వివిధ పాఠశాలల్లో జరగనున్నాయి. తొలిరోజు వాలీబాల్ పోటీలు జరగ్గా విజేతగా సాతులూరు సచివాలయం, రెండో విజేతగా కనపర్రు సచివాలయం క్రీడాకారులు నిలిచారు. మహిళా విభాగంలో క్రికెట్ పోటీల్లో గొరిజవోలు సచివాలయం జట్టు విజేతగా నిలిచింది. గురువారం కబడ్డీ పోటీలు ఎండుగుంపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించనున్నారు. అనంతరం క్రీడాకారులకు సామగ్రి అందించారు. కార్యక్రమంలో సర్పంచ్ సింగారెడ్డి లక్ష్మి, ఎంపీపీ తలతోటి రాణి, ఎంపీడీవో జాకీర్ హుస్సేన్, జెడ్పీటీసీ మస్తాన్‌రావు, ఎంఈవోలు ఆంజనేయులు, కృష్ణా రెడ్డి, క్రీడల నోడల్ పీడీ నాగరాజు, నాదెండ్ల, గణపవరం సొసైటీల అధ్యక్షులు కురుకుంట్ల వెంకట రెడ్డి, మంగు ఏడుకొండలు, జేసీఎస్ కన్వీనర్ అల్లడి రవికుమార్, నాయకులు సింగారెడ్డి కోటిరెడ్డి, బొల్లయ్య, లూర్దురెడ్డి, సీతారామిరెడ్డి, వెంకటరెడ్డి, గుంజి బాజి ఉన్నారు.

క్రీడాకారులను ప్రోత్సహిస్తున్న ప్రభుత్వం

చిలకలూరిపేట: క్రీడలను, క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం చేపట్టిందని చిలకలూరిపేట ఎంపీపీ దేవి నేని శంకరరావు చెప్పారు. పట్టణంలోని ఏఎంజీ హైస్కూల్ క్రీడా ప్రాంగణంలో మండల స్థాయి ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలను బుధవారం ఆయ న ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి సారథ్యంలోని ప్రభుత్వం క్రీడలకు ఎంతో ప్రాధాన్యత కల్పిస్తున్నదని చెప్పారు. మరో అతిథి మున్సిపల్ కమిషనర్ సీహెచ్ గోవిందరావు మాట్లాడుతూ వార్డు స్థాయి నుంచి రాష్ట్ర స్థాయిలో గుర్తింపు సాధించేందుకు ఈ క్రీడా పోటీలు ఎంతగానో దోహదపడతా యని తెలిపారు. ఏఎంజీ ఇండియా ఇంటర్నేషనల్ సంస్థ డైరెక్టర్ డాక్టర్ అరుణ్‌కుమార్ మహంతి మాట్లాడుతూ క్రీడలతో ఆరోగ్యంతో పాటు ఆత్మవిశ్వాసం పెరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాసరావు, ఎంఈవో కె.లక్ష్మి, వ్యాయామ ఉపాధ్యాయులు రాజు, ఖాదర్‌మస్తాన్, శ్రీకాంత్, అచ్చెమియా, ఇమ్మానియేలు రాజు పాల్గొన్నారు.

యడ్లపాడులో...

యడ్లపాడు: గ్రామీణప్రాంతాల్లోని క్రీడామెరికల్ని గుర్తించి వారిని ప్రోత్సహించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఆడుదాం ఆంధ్ర (ఇది మనందరి ఆట) పేరిటా అంతటా సంబరంగా పోటీలను నిర్వహిస్తున్నారని ఎంపీపీ పిడతల ఝాన్సీ చెప్పారు. స్థానిక లూథరన్ హైస్కూల్ క్రీడా మైదనంలో ఏర్పాటు చేసిన మండల స్థాయి క్రీడా పోటీలను బుధవారం మండల ప్రత్యేక అధికారి పి.రాధారాణి, ఎంపీడీవో వై.హనుమారెడ్డిలతో కలిసి ఆమె ప్రారంభించారు. అనంతరం ప్రజాప్రతినిధులు, అధికారులు క్రీడాకారుల్ని పరిచయం చేసుకోగా తొలిరోజు వాలీబాల్ పోటీలు మొదలయ్యాయి. యువతీ, యువకులు వేర్వేరుగా నిర్వహించిన ఈ పోటీల్లో మండలంలోని 12 సచివాలయాల నుంచి 12 జట్లు పాల్గొన్నాయి. పోటీలను స్పోర్ట్స్ అథారిటీ మండల కో–ఆర్డినేటర్ కె.మధు పర్యవేక్షణలో ప్రభుత్వ పాఠశాలలకు చెందిన పీఈటీలు, పీడీలు బాధ్యతలు చేపట్టారు.

విజేత జట్లు వీరే...

మండలస్థాయి పోటీల్లో మొదటిరోజు జరిగిన వాలీబాల్ పోటీల్లో మహిళా విభాగంలో సొలస గ్రామ జట్టు, పురుషుల్లో యడ్లపాడు–2 జట్టు అద్భుత ప్రతిభను చూపి గెలుపొందాయి. విజేతలైన రెండు జట్లు త్వరలో నిర్వహించే నియోజకవర్గస్థాయి పోటీల్లో పాల్గొనే అర్హత సంపాదించినట్లు అధికారులు తెలిపారు.

ఐదు రోజులు నాలుగు క్రీడా పోటీలు

గురువారం కబడ్డీ, శుక్రవారం బ్యాడ్మింటన్, ఖో–ఖో, 17, 18, 19 తేదీల్లో క్రికెట్ పోటీలు ఉంటాయన్నారు. ఆయా పోటీలు ఇదే క్రీడామైదానంలో బాలబాలికలకు వేర్వేరుగా కొనసాగించ నున్నట్లు వెల్లడించారు. ప్రారంభోత్సవ సభలో మండల ప్రత్యేక అధికారి పి.రాధారాణి, ఎంపీడీవో వై.హనుమారెడ్డి, కె.మధు, పంచాయతీ కార్యదర్శులు, మండల సిబ్బంది, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి



పింఛన్ అందజేస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి

రొంపిచర్ల: లంచాలు, జన్మభూమి కమిటీలు, కక్షసాధింపులకు దూరంగా, పార్టీలకు, కులమతాలకు అతీతంగా అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలను అందించడమే ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి లక్ష్యమని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నూతన పెన్షన్‌ల పంపిణీ, ఆడుదాం ఆంధ్రా ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో జగన్‌మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన గ్రామ వలంటీర్ వ్యవస్థ దేశానికే ఆదర్శమన్నారు. ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నికలకు ముందు నిర్వహించిన ప్రజా సంకల్ప యాత్రలో ఇచ్చిన హామీలు నెరవేర్చారన్నారు. మండలంలో 9225 మందికి సంబంధించిన రూ.2.92 కోట్ల రూపాయల వైఎస్సార్ పెన్షన్ కానుకను అందజేశారు. గ్రామీణ ప్రాంతాల్లో యువతలో క్రీడా నైపుణ్యాన్ని, ప్రతిభ ను వెలుగు తీయటమే ఆడుదాం ఆంధ్రా లక్ష్యమన్నారు. ఆటలను ప్రారంభించిన డాక్టర్ గోపిరెడ్డి క్రీడాకారులను ఉత్సాహపరిచి ఉల్లాసంగా గడిపారు. రూ.25 లక్షల రూపాయల వరకు ఉచిత వైద్యం అందించే ఆరోగ్య శ్రీ కార్డులను అందించారు. పాఠశాలలో నాబార్డు నిధులతో నిర్మించిన తరగతి గదులను, లైబ్రరీ భవనాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గడ్డం వెంకట్రావు, మాజీ సర్పంచ్‌లు, పడాల చక్రారెడ్డి, గెల్లి చినకోటిరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు కురుగుంట శ్రీనివాసరెడ్డి, పచ్చవ రవీంద్రబాబు, సర్పంచ్ పానుగోటి నాసరరావు, చపారపు సంజీవరెడ్డి, గుండాల వెంకటేష్, వైస్ ఎంపీపీ తన్నీరు శ్రీను, తిరపతిరావు, పాలపర్తి వెంకటేశ్వర్లు, కల్లి సుబ్బారెడ్డి, మేడికొండ వీరారెడ్డి, తహసీల్దార్ అంకారావు, ఎండీవో మాధ్యూబాబు, వీఆర్వో పడాల సుబ్బారెడ్డి, ప్రధానోపాధ్యాయులు బీఎం సుభాని, వ్యాయామ ఉపాధ్యాయులు సిద్దయ్య తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

చిలకలూరిపేటటౌన్: రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన సంఘటన బుధవారం రాత్రి చోటు చేసుకుంది. 108 సిబ్బంది కథనం ప్రకారం... పట్టణంలోని సంజీవనగర్ నగర్‌కు చెందిన మద్దుమాల నరేష్ (35) మండలంలోని తాతపూడి సమీపంలోని ఓ ప్రైవేటు కంపెనీలో కూలీగా పనిచేస్తుంటాడు. రాత్రి పని ముగించుకొని సమీపంలోని పెట్రోలు బంకులో చిల్లర కోసం వెళ్లి తిరిగి వస్తుండగా గుంటూరు వైపు వస్తున్న కారు ఢీకొట్టింది. ప్రమాదంలో నరేష్‌కు తీవ్ర గాయాలయ్యాయి. 108 సిబ్బంది ప్రభుత్వాసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు.

అంగన్‌వాడీ కార్యకర్తలు సత్వరమే విధుల్లోకి చేరాలి

శావల్యాపురం: జాతీయ ఆహార భద్రత 2013 సెక్షన్ 39 చట్టం ప్రకారం సత్వరమే అంగన్‌వాడీ కార్యకర్తలు ఆయాలు సమ్మె నుంచి విరమించాలని సీడీపీవో ముదివర్తి అనురాధ అన్నారు. బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సీడీపీవో అనురాధ మాట్లాడుతూ వినుకొండ అర్బన్,రూరల్, నూజెండ్ల, శావల్యాపురం మండలాల పరిధిలో 234 అంగన్ వాడీ కార్యకర్తలు ఆయాలు ఉండగా 107 మంది విధుల్లోకి హాజరైనట్లు చెప్పారు. మిగిలిన వారందరికీ పదిరోజుల సమయం ఇస్తున్నామని జిల్లా కలెక్టరు ఆదేశాలు మేరకు విధుల్లోకి చేరకపోతే శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సమ్మెలో ఉన్న సమయంలో వేతనాలు నిలుపుదల చేస్తామన్నారు. ప్రభుత్వం అంగన్‌వాడీ సెంటర్లుకు సంబంధించి నిలిచిపోయిన బకాయిలు నిధులు కూడా విడుదల చేసిందన్నారు. దానికితోడు అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలకు పదోన్నతులు కల్పిస్తామని ప్రకటించటం అభినందనీయన్నారు.

నిషేధిత లాటరీ నిర్వహిస్తున్న వ్యక్తి అరెస్టు

నాదెండ్ల: నిషేధిత లాటరీ నిర్వహిస్తున్న వ్యక్తిని నాదెండ్ల పోలీసులు అరెస్టు చేసి అతనిపై కేసు నమోదు చేశారు. ఎస్సై జె బలరామ్‌రెడ్డి కథనం ప్రకారం .. చిలకలూరిపేట పట్టణానికి చెందిన తోట సత్యనారాయణ గణపవరం శివారు ఏఎంజీ ఎదురుగా ఉన్న డొంక రోడ్డులో ఓ వెల్డింగ్ షాపులో గుట్టుచప్పుడు కాకుండా నిషేధిత లాటరీ టిక్కెట్లు విక్రయిస్తున్నాడు. సమాచారం అందుకున్న పోలీసులు అతన్ని అదుపులోకి తీసుకున్నారు. ఆధారాలు సేకరించి కేసు నమోదు చేశారు.

ఘనంగా ధనుర్మాస మహోత్సవాలు



ఒకే వేదికపై 9 దేవాలయాలకు చెందిన స్వామి వార్లకు ప్రత్యేక పూజలు చేస్తున్న పండితులు

వినుకొండ(నూజెండ్ల): స్థానిక నరసరావుపేట రోడ్డులో ఉన్న ఎన్ఎస్‌పీ కాలనీ గ్రౌండ్‌లో వినుకొండ చినజీయరు స్వామి ఆశ్రమం భక్తురాలు భవనాసి మల్లికా ప్రసాద్ ఆధ్వర్యంలో ధనుర్మాస మహోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఒకే వేదికపైన 9 దేవాలయాల నుంచి తీసుకొచ్చిన సీతారామలక్ష్మణ ఆంజనేయస్వామి వార్ల ఉత్సవ విగ్రహాలకు విజయవాడ వేదపండితులచే ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. వేలాది మంది భక్తులు కృష్ణుడికి హారతులు సమర్పించారు. అనంతరం త్రిదండి అహోబిల రామానుజ స్వామి పర్యవేక్షణలో పూజలు, పలు ప్రవచనాలు చేసి ధనుర్మాస ప్రత్యేకతను వివరించారు. ఈ మహోత్సవాలకు భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలు అందుకున్నారు. అనంతరం మహిళలు, బాలికల కోలాటాలు భక్తులను ఆకట్టుకున్నాయి.

నీటికుంటల ఏర్పాటుకు ముందుకు రావాలి



మాట్లాడుతున్న ఎంపీపీ బత్తి రాములు

బొల్లాపల్లి: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం సాధారణ సర్వసభ్య సమావేశం ఎంపీపీ బత్తి రాములు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ శాఖల అధికారులు తమ శాఖల్లో చేపట్టిన పనులు, ప్రగతి గురించి వివరించారు. ఉపాధి హామీ పథకంలో సేద్యపు నీటికుంటలు మంజూరయ్యాయని, సన్న, చిన్నకారు రైతులు ఈ నీటికుంటలు ఏర్పాటుకు ముందుకు రావాలని ఆ శాఖ అధికారి తెలిపారు. వీటి వలన పొలాల్లో భూగర్భజలం నిల్వ పెరుగుతాయని రైతులకు ఎంతో మేలని సభలో సభ్యుల దృష్టికి తీసుకొచ్చారు. వెలుగు పథకంలో డ్వాక్రా సంఘాలకు జీవనోపాధి కింద రుణాలు అందజేయడం జరుగుతుందని తెలిపారు. నాడు–నేడులో భాగంగా పాఠశాలల అభివృద్ధి, సచివాలయాలు, ఆర్‌బీకేలు, హెల్త్ సెంటర్‌లు తదితర అభివృద్ధి పనుల గురించి సమావేశంలో వివరించారు. ఉపాధి హామీ పథకంలో పేదలకు నివేశన స్థలాలు, భూమి అభివృద్ధిలో రావల్సిన బిల్లులు త్వరలో అందేలా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తానని ఇన్‌చార్జి ఎంపీడీవో షేక్ జిలానీ బాషా తెలిపారు. అనంతరం ఈ సమావేశాన్ని ఉద్దేశించి ఎంపీపీ బత్తి రాములు మాట్లాడుతూ అధికారులు, ప్రజాప్రతినిధులు సమిష్టిగా కృషి చేసి మండలాన్ని అభివృద్ధి పరచాలన్నారు. ముఖ్యమంత్రి ఇప్పటివరకు సంక్షేమ పథకాలను పార్టీలకతీతంగా అమలు చేశారని, గడపగడపకు సంక్షేమం వర్తించిందని, ప్రజాప్రతినిధులు, అధికారులు సంక్షేమాభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. మేకలదిన్నె ప్రాథమిక పాఠశాలలో నాడు–నేడు పనులు త్వరగా పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో వైస్‌ఎంపీపీ బి.మరియమ్మ, జీడీసీసీ బ్యాంక్ డైరెక్టర్ డి.గోవిందు నాయక్, జడ్పీటీసీ ఆర్.బీమాబాయి కృష్ణానాయక్, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, వివిధ శాఖల అధికారులు, పంచాయతీ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఈవీఎంలపై అవగాహన



బొందిలిపాలెం, మతుకుమల్లి, గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాల్లో ఈవీఎం ఓటింగ్ యంత్ర పరికరాలపై ప్రజలకు ఇరుపార్టీల నాయకులకు అవగాహన సదస్సు నిర్వహించినట్లు డిప్యూటీ తహసీల్దారు పేరిసోముల నాసరయ్య బుధవారం తెలిపారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో పోలింగ్ యంత్ర పరికరాలపై ప్రజలకు అవగాహన పెంపొందించడానికి ముందుస్తుగా సదస్సులో అన్నీ గ్రామాల్లో నిర్వహిస్తున్నామన్నారు. వీఆర్వోలు అరుణ్ రెడ్డి, కరిముల్లా తదితరులు పాల్గొన్నారు.

–శావల్యాపురం

శ్రీకృష్ణం వందే జగద్గురుమ్



వినుకొండ పప్పుబజారులో ధనుర్మాసాన్ని పురస్కరించుకొని గీతా మందిరంలో శ్రీకృష్ణ పరమాత్మకు ప్రత్యేక పూజలు చేశారు. ఈ పూజా కార్యక్రమాల్లో భాగంగా భక్తులు 108 రకాల వంటకాలతో ప్రసాదాలను స్వామివారికి సమర్పించి భక్తిని చాటుకున్నారు. గత 15 ఏళ్లుగా భక్తుల సహకారంతో ధనుర్మాస పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకురాలు అడ్డగిరి లక్ష్మీదేవి తెలిపారు. కార్యక్రమంలో గర్రె అనురాధ, ఖజ్జాయం రాణి, తాత కళావతి, కె.నాగమల్లేశ్వరి, చీతిరాల భావని, పొత్తూరి శంకుతల, సుజాత, మహిళలు భక్తులు పాల్గొన్నారు.

–వినుకొండ(నూజెండ్ల)

పేదలకు దుప్పట్లు పంపిణీ



ప్రకాష్‌నగర్‌లోని సెయింటాన్స్ బాలికల జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో యలమంద గ్రామంలో ప్రత్యేక సేవా శిబిరం నిర్వహిస్తున్నట్టు కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రొగ్రాం ఆఫీసర్లు కె.రాణి, ఎస్.అంకారావు తెలిపారు. శిబిరంలో భాగంగా బుధవారం గ్రామ కాలనీలోని పేదలకు చలికాలంలో ఉపయోగపడేలా దుప్పట్లు పంపిణీ చేశారు. దీంతో పాటు ఉచిత వైద్యశిబిరం నిర్వహించి అవసరమైన వారికి దాతల సహకారంతో ఉచితంగా మందులు అందించినట్టు తెలిపారు.

–నరసరావుపేట ఈస్ట్

తెరుచుకున్న అంగన్‌వాడీలు

బొల్లాపల్లి: బుధవారం మండలంలోని అంగన్‌వాడీ కేంద్రాలు తిరిగి ప్రారంభించారు. గతనెల రోజులుగా అంగన్‌వాడీ సమస్యల పరిష్కారం కోసం చేస్తున్న సమ్మెను విరమించి విధుల్లో చేరుతున్నట్లు రాతపూర్వకంగా అంగన్‌వాడీ కార్యకర్తలు రాసి ఇచ్చి సెంటర్లను తెరిచారు. మండలంలోని 83 అంగన్‌వాడీ కేంద్రాలు తిరిగి తెరుచుకున్నాయి.